# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 10 మార్చి 2023


## సిపిఎస్ రద్దుకై అనంతపురం నుండి అమరావతి వరకు పాదయాత్ర

### అనిల్‌కుమార్ రెడ్డి సంచలన ప్రకటన


సమావేశంలో మాట్లాడుతున్న డా॥ చామల అనిల్

**కడప, మార్చి 08 ప్రభాతవార్త :** సిపిఎస్ రద్దుకై అనంతపురం నుండి అమరావతి వరకు పాదయాత్ర చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. ఈ రోజు నంద్యాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పాదయాత్రతో పాటు ప్రైవేటు టీచర్లకు మినిమం టైంస్కేల్ ఉద్యోగ భద్రతకై కూడా పోరాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది టీచర్లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్



**వేంపల్లె, మార్చి 9, ప్రభాతవార్త :** వేంపల్లె నాలుగురోడ్ల కూడలిలో గురువారం అనంతపురం జిల్లా నుండి వచ్చిన దివ్యాంగులు పాటలు పాడుతూ విరాళాలు స్వీకరించారు. వేంపల్లె పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శివచైతన్య దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందించి వారి మానవత్వాన్ని చాటుకున్నారు.






## బయనపల్లె సత్రంపై అధికారులు ఆరా?

### కబ్జా పై నివేదికలు సిద్ధం చేస్తున్న అధికారులు

### రికార్డులు పరిశీలన - దాతల సేకరణపై నివేదిక



**బద్వేలు, మార్చి 08 ప్రభాతవార్త :** బద్వేలు మండలంలోని బయనపల్లె సత్రం కబ్జాకు గురైన విషయంపై అధికారులు ఆరా తీస్తున్నారు. కొన్నేళ్ల క్రితం దాతలు ఏర్పాటుచేసిన సత్రం, బావి కబ్జాకు గురైన అంశాన్ని వార్త దినపత్రికలో ప్రచురితమైన నేపథ్యంలో అధి కారులు పూర్తి వివరాలు సేకరిస్తు న్నారు. వాటికి సంబంధించిన రికార్డులను ఇప్ప టికే పరిశీలిస్తున్నట్లు తెలిసింది. బయనపల్లె గ్రామం ఇమడాపురం పొలం సర్వే నెంబర్ 146ఎ లో 30 సెంట్లు స్థలాన్ని అప్పట్లో ఆర్యవైశ్య కుటుంబానికి చెం దిన వారు బాటసారులు సేద తీర్చుకునేందు కోసం కొన్నేళ్ల క్రితం సత్రం, బావిని ఏర్పాటు చేశారు. గతంలో వాటికి సంబంధించిన రికార్డులలో పూర్తి పరిశీలన చేస్తే 30 సెంట్లు రికార్డులో ఉన్నట్లు తెలుస్తుంది. కానీ అది కాలక్రమేనా 14 సెంట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో చూపిస్తున్నట్లు కనపడుతుంది. మిగిలినదంతా కబ్జాకు గురైందని పలువురు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ 14 సెంట్లు కూడా కబ్జాకు గురికావడమేగాక సత్రం ఆనవాళ్లు కనపడకుండా ముందు భాగంలో నిర్మాణాలు చేపట్టారు. సత్రాన్ని కబ్జా చేస్తూ ముందు వైపు నిర్మాణాలు చేపట్టడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్రం, బావి ఏమయ్యాయి? వాటిపై పూర్తిస్థాయిలో పరిశీలనపై నిమగ్నమైనట్లు తెలుస్తుంది. అంతే కాకుండా వాటికి సంబంధించిన దాతలు కొంత మంది కబ్జాకు గురైన తరువాత వాటి కోసం ప్రయత్నించినట్లు తెలిసింది. ఈ విషయంపై కూడా అధికారులు విచారణ చేపడుతున్నారు. దాతలు ఇచ్చాక వాటి పరిస్థితి ఏంటి? ఎందుకు మధ్యలో కబ్జాకు గురికావలసిన కారణాలు ఏమిటి? అనే వాటిపై రెవిన్యూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం స్థానిక రెవిన్యూ అధికారులు కదం తొక్కారు. రెవిన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి వాటికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని తహసీల్దారు సిబ్బందిని ఆదేశించినట్లు సమాచారం. సిబ్బంది వాటికి సంబంధించిన పూర్వాపరాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. బయనపల్లె సత్రం ఆక్రమణపై కొంత మంది గ్రామస్తులు మండి పడుతున్నట్లు సమాచారం. ఇన్ని రోజులు అధికారులు ఏం చేస్తున్నారని, 100 మీటర్ల పరిధిలోనే సచివాలయం ఉన్నా ఇలాంటివి జరుగుతున్నా పట్టించుకోకపోవడం ఏమిటని అధికారులు మండి పడుతున్నారు. సచివాలయ పరిధిలో ఆక్రమణలతో పాటు, భూ కబ్జాలపై దృష్టి పెట్టాల్సిన అధికారుల నిర్లక్ష్యం వల్లే బయనపల్లె ప్రాంతంలో కొన్ని ప్రభుత్వ స్థలాలు కూడా కబ్జాకు గురయ్యాయని పలువురు చెబుతున్నారు. ఏది ఏమైనా అధికారులు బయనపల్లె సత్రం కబ్జాపై నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

## చైల్డ్ కేర్ లివ్ జిఓలో మార్పులు చేయిస్తా

### పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి



**కడప, మార్చి 9 ప్రభాతవార్త :** చైల్డ్ కేర్ లివ్ జిఓలో మరిన్ని మార్పులు చేపించడానికి తాను కృషి చేస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి **యం.వి రామచంద్రారెడ్డి** అన్నారు. నంద్యాల జిల్లాలో యం.వి రామ చంద్రారెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆరవై రోజుల నుంచి నూట ఇరవై రోజులకు చైల్డ్ కేర్ లీవ్ తీసుకోచ్చామని దానిలో కూడా మార్పులు చేయించి సర్వీసులో ఏప్పుడైన వాడుకోనేలా జిఓ లో మార్పులు చేయిస్తామని హామిఇచ్చారు. మహిళా ఉపాద్యాయులకు పాఠశాలలో ఇంకా మెరుగైన సౌకర్యాల కోసం తాను కృషి చేస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాద్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి **యం.వి రామచంద్రారెడ్డి** అన్నారు. నంద్యాల జిల్లా లో యం.వి ప్రచారానికి మహిళా ఉపాద్యాయుల నుంచి భారీ మద్దతు లభించినది.. యం.వి రామచంద్రారెడ్డి ప్రచార సందర్భంగా మహిళా ఉపాద్యాయులు మీ విజయం తధ్యం అని మా మహిళల మద్దతు మీకే అని **యం.వి రామచంద్రారెడ్డి**కి చెప్పడం కనిపించినది..

**యం.వి రామచంద్రారెడ్డి కి మద్దతుగా యం.వి శ్రీదేవి ప్రచారం :** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి యోగివేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు ఎంవి శ్రీదేవి ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్ జిల్లా కేంద్రమైన కడప నగరంలోని బాలాజీ నగర్ ,చెమ్మిమయపేట, సత్తార్ కాలనీలలో ఆమె యం.వి విజయం కోసం ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోరాటపటిమతో పాటు అధికార, పాలకపక్షాలతో మంచి సత్సంబంధాలు ఉన్న **యం.వి రామచంద్రారెడ్డి**ని గెలిపిస్తే ఇప్పుడు ఉన్న సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని ఆమె అన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న యం.వి రామచంద్రారెడ్డి లాంటివారు శాసనమండలిలో ఉంటే ఉపాద్యాయ వర్గాలకు మరింత మేలు జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ఉపాద్యాయ సంఘాల నేతలు , అపుస్మా నాయకులు పాల్గోన్నారు

## రూ.5వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్ఓ

**రాయచోటి రూరల్, మార్చి 9, ప్రభాతవార్త:** వ్యవసాయ భూమి మ్యుటేషన్ కోసం రాయచోటి మండల పరిధిలోని మాధవరం గ్రామ వీఆర్ఓ రహమత్‌ఖాన్ గురువారం రూ.5వేలు లంచం తీసుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని మాధవరం గ్రామం కాటినేనివాండ్లపల్లెకు చెందిన కాటినేని నీలావతి గత కొన్ని నెలల క్రితం ఇతరుల వద్ద నుంచి కొనుగోలు చేసిన 30 సెంట్ల వ్యవసాయ భూమి ముటేషన్, ఆన్‌లైన్, పాస్ బుక్‌ల కోసం ఫిబ్రవరి నెలలో దరఖాస్తు చేసుకుంది. అయితే కొనుగోలు చేసిన 30 సెంట్లు భూమిని ఆన్‌లైన్‌లో చేయాలంటే రూ.10వేలు లంచంగా ఇవ్వాలంటూ మాధవరం వీఆర్ఓ పఠాన్ రహమత్‌ఖాన్ డిమాండ్ చేశారు. అయితే నీలావతి అంత ఇవ్వలేనంటూ రూ.5వేలు ఇస్తానని తన భూమిని ఆన్‌లైన్ చేయించాలని ఆయనతో ఒప్పందం కుదుర్చుకుంది. అనంతరం నీలావతి గుట్టుచప్పుడు కాకుండా వ్యవసాయ భూమి కొటేషన్ కోసం వీఆర్ఓ లంచం అడుగుతున్నాడంటూ అవినీతి నిరోధక శాఖాధికారులను ఆశ్రయించింది. ఈ మేరకు వారు గురువారం ఒక పథకం ప్రకారం మాధవరం గ్రామ పంచాయతీలోని 2వ సచివాలయం వద్ద కాటినేని నీలావతి నుంచి రూ.5వేలు లంచం తీసుకుంటున్న రహమత్‌ఖాన్‌ను ఏసీబీ డీఎస్పీ కంజాక్షన్ ఆధ్వర్యంలో అధికారులు పట్టుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో సిబ్బందిని విచారించడంతో పాటు తహసీల్దారు కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ ప్రేమంత్ కుమార్‌తో మాట్లాడి నీలావతి దరఖాస్తు చేసుకున్న ముటేషన్ దరఖాస్తు ఫైలును తీసుకెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## పోలింగ్ స్టేషన్ల వద్ద అన్ని ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి

### మండలాల్లో పోలింగ్ స్టేషన్ల వసతుల బాధ్యత తహసీల్దార్లదే

### కలెక్టర్ విజయ్ రామరాజు



**కడప, మార్చి 9 ప్రభాతవార్త** పట్టభద్రులు, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ స్టేషన్లలో వసతుల బాధ్యత ఆయా మండలాల తహశీల్దార్లదే అని కలెక్టర్ విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కాలెక్టరేట్‌లోని విసి హాలులో కలెక్టర్ విజయ్ రామరాజు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై జేసీ సీఎం సాయికాంత్ వర్మతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్డీవోలు, సెక్టోరల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, అన్ని మండలాల తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో భాగంగా పోలింగ్ స్టేషన్ల వద్ద వసతులు, కనీస, మౌలిక సదుపాయాల కల్పన, పోలింగ్ సిబ్బంది, పోలింగ్ మెటీరియల్ రవాణా, బ్యాలెట్ పేపర్ల భద్రత ఏర్పాట్లు తదితర అంశాలపై తహశీల్దార్లకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో జరిగిన ఎన్నికల విజయవంతానికి ఏ విధంగా కృషి చేశారో అదే స్ఫూర్తితో ఈ నెల 13వ తేదీన జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను విజవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం సంసిద్ధం చేసుకోవాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులను చేపట్టాయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై అదనపు భద్రతా సిబ్బంది ఏర్పాటుతో పాటు.. ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెబ్ కాస్టింగ్ నిర్వహణ, పోలింగ్ మెటరియల్ రవాణా కోసం ఎంపిక చేసిన రూట్ల భద్రతా చర్యలను పటిష్టం చేయాలన్నారు. ఆయా మండలాలకు సంబంధించి పోలింగ్ స్టేషన్లలో అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి జంబో బాక్స్, బిగ్ బాక్స్ లను తీసుకెళ్లడానికి ప్రతి పోలింగ్ స్టేషన్లకు నలుగురు హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి, ఓటర్లకు తాగునీరు, టాయిలెట్లు సదుపాయం కల్పించాలన్నారు. రెండు రోజుల పాటు పరిసరాలు శుభ్రత, పోలింగ్ సిబ్బందికి అవసరమైన భో జన, వసతి, స్నాక్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిమిత సంఖ్యలో ఏజెంట్లను అను మతించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి పోలింగ్ సామాగ్రి, స్ట్రాంగ్ రూము, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కౌంటర్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల విషయంలో.. పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత కేంద్రా ల్లో గట్టి భద్రతా చర్యను చేపట్టాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక సూచనల మేరకు ఎన్నికల మోడల్ కోడ్ నియమావళిని తూచా తప్పక పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు ధర్మచంద్రారెడ్డి, వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, సిపిఓ వెంకటరావ్, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా, ఏపీఎమ్ఐపి, పిడీలు యదు భూషన్ రెడ్డి, ఆనంద్ నాయక్, రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఇన్ఫోర్మేషన్ అధికారి విజయకుమార్, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, కోఆపరేటివ్ అధికారి సుభాషిణి, కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శివా రెడ్డి, డీఐపిఆర్వో పి.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎంప్లాయి మెంట్ అధికారి దీప్తి, అడా విసి శ్రీలక్ష్మి, తదితర నోడల్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్


పాదయాత్రలో నారాలోకేష్, చేనేతలతో మాట్లాడుతున్న నారాలోకేష్, పాదయాత్రలో సెల్ఫీతీసుకొంటున్న మహిళలు

**మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:** జగన్ ప్రభుత్వంలో చేనేతలకు అభివృద్ధి శూన్యమని యువగళం పాదయాత్రలో తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారాలోకేష్ ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేనేత సమస్యలు అన్నీ పరిష్కారం చేయడంతో పాటు జీఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతామని నారాలోకేష్ తెలిపారు. నారాలోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర గురువారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు చేరింది. యువగళం పాదయాత్ర మదనపల్లె రూరల్ మండలంలోని కాశీరావుపేట నుంచి సిటిఎం మార్గం ద్వారా పట్టణ సమీపంలోని దేవతానగర్ వరకు సాగింది. మార్గమధ్యంలోని సిటిఎం వద్ద 500కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా అక్కడ శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం ఎనుములవారిపల్లె వద్ద చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సదస్సులో నారాలోకేష్ కార్మికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా సమస్యలతో పాటు వారు చెల్లిస్తున్న పన్నులు, జిఎస్‌టి, పెన్షన్, మగ్గాలకు విధిస్తున్న పన్ను, ముడిసరుకుల ధరలు, సబ్సిడీలపై అడిగి తెలుసుకొన్నారు. 50ఏళ్ల నిండిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. మూడు సంవత్సరాల 9నెలల జగన్ పాలనలో చేనేతల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి పూర్తిగా విస్మరించారన్నారు. చేతగాని ప్రభుత్వంలో చేనేతలు పడుతున్న కష్టాలు కళ్ళారా చూస్తున్నామన్నారు. నేతన్న నేస్తం పేరుతో కార్మికులకు కడుపుకొడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా 90శాతం మంది కార్మికులకు అనర్హత పేరుతో నేతన్న నేస్తానికి మంజూరు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 12లక్షల మంది చేనేతలు ఉంటే కేవలం 86వేలమందికి మాత్రమే నేతన్ననేస్తం ఇవ్వడం పట్ల ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే కార్మికుల కోరిక మేరకు నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఉండేలా గుర్తింపు తెస్తామన్నారు. గతంలో చంద్రబాబునాయుడ ఇచ్చిన పథకాలన్నీ జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. డీజల్, పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీలు, వాల్మీకి భోయలు, పాల ఏకరి సంఘం నాయకులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎస్‌టి రిజర్వేషన్ కోసం పోరాడుతున్న వాల్మీకుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే అందరి సమస్యలు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి అభ్యర్థి గంటా నరహరి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగు యువతరాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు, రాటకొండ బాబురెడ్డి, డిఆర్.తులసీ ప్రసాద్, బోడిపాటి శ్రీనివాస్, ఎస్ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, మార్పూరి సుధాకర్‌నాయుడు, భవాని ప్రసాద్, మోడెం సిద్దప్ప, పఠాన్‌ఖాదర్‌ఖాన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 13న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్...

### -ప్రవేట్ సంస్థలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కలిగి ఉన్న ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం ఇవ్వండి

### -విజ్ఞప్తి చేసిన జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ గిరీష పిఎస్

**రాయచోటి.మార్చి09 ప్రభాతవార్త** పట్టభద్రుల, ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈనెల 13న పోలింగ్ ప్రక్రియ జరగునుందని, ప్రవేట్ సంస్థల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కలిగి ఉన్న ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ గిరీష పిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ పట్టభద్రుల ఉపాద్యాయుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ ఈనెల 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుందని తెలిపారు. ఈనేపథ్యంలో, అన్నమయ్య జిల్లాలో 13వ తేది పని చేసే వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు లేదా ఇతర అన్ని ప్రవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగులు లేదా కార్మికులు, ఓటర్లుగా నమోదైయిన యెడల, వారికి ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ రోజు అనగా సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4వరకు ఆ రోజు పర్మిషన్, అడ్జస్టమెంట్, ఆఫీస్ లేదా డ్యూటీకి ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతి డ్యూటీ గంటలు తక్కువకు కుదించడం, షిఫ్ట్ పద్దతిలో అవకాశం ఇవ్వాలని పలు ప్రవేట్ సంస్థల యాజమాన్యాలను కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## బ్యాలెట్ బాక్సులు ట్రాన్స్పోరేటషన్ పకడ్బందీగా చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



**రాయచోటి.మార్చి09 ప్రభాతవార్త** మార్చి 13వ తేదీన జరిగే పట్టభద్రులు, ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి రిసెప్షన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సుల ట్రాన్స్పరే ్టషన్ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబందిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని బ్యాలెట్ బాక్స్‌లు మరియు జంబో బాక్స్‌లు ఓపెన్, క్లోజ్ చేయడం, బ్యాలెట్ బాక్స్ ట్రాన్స్పర్టేషన్ పై అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి అన్నమయ్య జిల్లాలో 16 రూట్లు ఉన్నాయన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ స్టేషన్‌లకు బ్యాలెట్ బాక్సులు పగడ్బందీగా తరలించాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులు, జంబో బాక్స్‌లకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో జాగ్రత్తగా సీల్ వేయాలన్నారు. ప్రతి బ్యాలెట్‌బాక్సుకు సీరియల్ నంబర్ పోలింగ్ స్టేషన్ వివరాలు తప్పకుండా ఉండాలన్నారు. బ్యాలెట్ బాక్స్‌లు ఓపెన్, క్లోజ్ చేయడంపై పోలింగ్ అధికారులు సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్బంగా ఆర్టిసి పల్లె వెలుగు బస్సుల్లో జంబో బాక్సులు ట్రాన్స్పోర్టేషన్ గురించి సంబందిత అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్‌వో సత్య నారాయణ, ఎన్నికల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెబ్ కాస్టింగ్‌లో ఎలాంటి పొరబాట్లుకు తావివ్వరాదు

-జిల్లా పంచాయతీ అధికారిని ధనలక్ష్మీ

IVలో

## సమిష్టి కృషితో కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

### సీతారాముల కల్యాణనికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు

### బ్రహ్మోత్సవా ల పోస్టర్లును ఆవిష్కరించిన టిటిడి ఈవో దర్మారెడ్డి, కలెక్టర్ విజయరామరాజు



**ఒంటిమిట్ట మార్చి 9ప్రభాతవార్త:** టిటిడిలోని అన్ని విభాగాలు జిల్లా యంత్రాంగం పోలీసులు సమిష్టి కృషి చేసి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని టిటిడి ఈవో ధర్మారెడ్డితెలిపారు. గురువారం కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్, జిల్లా యంత్రాంగంతో ఒంటిమిట్టలో సమీక్ష నిర్వహించారు. ఈసందర్బంగా ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన లోటుపాట్లను సవరించుకోని సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించాలన్నారు. టిటిడి ఆధికారులు, జిల్లా ఆధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అన్ని విభాగాలు ఆధికారులు సమన్వయం చేసుకోని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లును వేగవంతంగా పూర్తి చేయాలాన్నరు. ఈ నెల 16 వతేదీన మరోసారి పనులు పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నట్లు ఈవోతెలిపారు. మార్చి 30 వ తేదీన శ్రీరామనవమితో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు.ఏప్రిల్ 3 న హనుమంతు సేవ, 4 న గరుడసేవ 5 వతేదీన సీతారాముల కల్యాణాన్ని ఆత్యంత ఆద్బుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి జగన్ మెహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, సమర్పిస్తారని తెలిపారు. 6వతేదీన రథోత్సవం, 8న చక్రస్నానం, 9న పుష్పయాగం జరుగుతాయని తెలిపారు. కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ప్రదానంగా సీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, తాత్కాలిక మరుగుదోడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రదమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్‌డెస్క్‌లు, సైన్ బోర్డులు, పారిశుద్య ం, పబ్లిక్ అడ్రస్ సిష్టంవిబాగాలు ఈనెల 16వతేదీ లోపుతమ కార్యచరణ ప్రాణాళికలు ఆందించాలన్నారు.ఆంతకు ముందుగా వారు కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కారించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈవో వీర బ్రహ్మం, జాయింట్ కలెక్టర్ సాయి కాంత్‌వర్మ, సిఈవో షణ్ముఖ కుమార్, టిటిడి సీఈ నాగేశ్వరావు, జిల్లా ఆధికారులు, టిటిడి ఆధికారులు,కోదండ రామాలయ అధికారులు తదితరులుపాల్గోన్నారు.

## ప్రజా ప్రతినిధులను గౌరవించని అధికారులు

### సమావేశంలో మండిపడ్డఎంపిపి

పెద్దమండ్యం మార్చి 9 ప్రభాతవార్త



మండలంలో అధికారులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని ఏం జరిగినా ఎం చేసినా ఎవ్వరికీ తెలియకుండా సమావేశాలు నిర్వహించడం ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలుకాని అమలు చేస్తున్నట్లు కాని తెలపకుండా వారికి ఇష్టం వచ్చి నట్లు చేసుకుంటూ వెళుతున్నారని గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం లో ఎంపిపి పూర్ణచంద్రిక దృష్టికి తీసుకెళ్ళారు. అధికారుల ప్రవర్తనలతో సమా వేశాన్నే బైకాట్‌చేద్దామని అనుకున్నామని సర్పంచులు, ఎంపిటీసీలు అన్నారు. సంవత్స రకాలంగా రెవెన్యూ అధికారులు ఇండ్లపట్టాలు ఇవ్వడంలో జాప్యం చేస్తు ప్రజ లను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఏపని సక్రమంగా జరగడంలేదని ప్రతిపనికి చేతివాటం లేనిదే పనులు జరగడం లేదని విమర్శిం చారు. అందుకే రెవెన్యూ కార్యాలయానికే వెళ్ళడం మానేశామని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగులు ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియడం లేదని వాపోయారు. అధికారులు తీరు సరిలేదని ఎమ్మెల్యేలు చెప్పినా పనులు జరగడం లేదని అన్నారు. అన్నిశాఖల అధికారులపై ఎంపిపిపూర్ణ చంద్రిక మండి పడ్డారు. ప్రభుత్వ విధానాలు ప్రజాప్రతినిధులకు తెలియకుండా చేయడం ఏంటని ప్రశ్నిం చారు. తీరు మార్చుకోకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళిచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో సమావేశం కాస్త గందరగోళ పరిస్థితి నెలకొంది. సమా వేశంలో ఎంపిడివో శ్రీధర్, జడ్పీటీసిపీరమ్మ, వైస్ఎంపిపి చంద్రారెడ్డి, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, సర్పంచులు బాషా,విశ్వనాథ, కంటివిశ్వనాధ, బయ్యారెడ్డి, ఎంపి టీసిలు చంద్రా, జయరాం అధికారులు, విఆర్వోలు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వంలో మదనపల్లె టాప్

### రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:

జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో అన్నమయ్య జిల్లాలోనే మదనపల్లె మొదటిస్థానంలో వచ్చిందని ఆపార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, మదనపల్లె ఇన్‌చార్జ్ గంగారపు స్వాతి తెలిపారు. గురువారం వారు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వంలో మదనపల్లె నియోజకవర్గంలో 3036మందిని సభ్యత్వం నమోదు చేయించి మొదటి స్థానంలో నిలిచారన్నారు. సభ్యత్వం చేయించిన వాలంటీర్లకు అభినం దనలు తెలిపారు. ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా వ్యవహరించి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఇదేతరహాల్లో కష్టపడి అధికారం లోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజ్యాతిరేక విధానాలను గ్రామాల్లో వివరించాలన్నారు. జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయా లన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్ పాల్గొన్నారు.

## ఎస్‌సి కమీషన్‌చే మహిళలకు పురస్కారాలు

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్‌సి కమీషన్ ఛైర్మెన్ ఎం.విక్టర్‌ప్రసాద్, ఎమ్మెల్యే నవాజ్ బాషా చేతుల మీదుగా 25మంది మహిళలకు పురష్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబే ద్కర్ ధరపత్మి మాతా రమాబాయి స్మారక పురష్కారం మహోత్సవం బాస్ వ్యవ స్థాపకులు పిటిఎం శివప్రసాద్ అధ్యక్షతన జరగడం అభినందనీయమన్నారు. 25 మంది మహిళలను శాలువలతో సత్కరించి వారికి జ్ఞాపికలను అందజేశారు. దేశంలో స్త్రీలకు అపారమైన గౌరవం ఉందన్నారు. అన్ని రంగాల్లోనూ ముందుం డాలని పిలుపునిచ్చారు. సమాజాభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం వహించా లన్నారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డప్ప, లక్ష్మీనారాయణ, ముని వెంకటప్ప, దివాకర్, మోహన్, గణపతి, శ్రీనివాసులు, భయన్న, రవిశంకర్ పాల్గొన్నారు.

## వాల్మీకుల సమస్యలపై లోకేష్‌కు విన్నపం

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:



వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్య లపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు గురువారం రాష్ట్ర వాల్మీకి సంఘం నాయకులు పులి శ్రీనివాసులు విన్న వించారు. యువగళం పాదయాత్ర లో సందర్బంగా వాల్మీకులు లోకేష్‌ను కలిసి విన్నవించగా ఆయన సానుకూలం గా స్పందించారు. వాల్మీకుల స్థితిగతులు, ఎస్‌టి రిజర్వేషన్ పునరు ద్దరణ విష యాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికా రంలోకి రాగానే వాల్మీకుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటా మన్నా రు. కార్యక్రమంలో నాయకులు చీకలబైలు సర్పంచ్ ప్రభాకర్, రవి, పులి మహ లక్ష్మి, భాస్కర, జయసింహ పాల్గొన్నారు.

## ఆకట్టుకొన్న చేనేతల బైక్‌ర్యాలీ

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:



నారాలోకేష్ యువగళం పాదయాత్ర ను జయప్రదం చేయాలంటూ చేనేత కార్మికులు చేపట్టిన బైక్‌ర్యాలీ ఆకట్టు కొంది. గురువారం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో నీరుగట్టువారిపల్లె నుంచి సిటిఎం వరకు బైక్‌ర్యాలీ పెద్దఎత్తున చేపట్టారు. ఎనుములవారిపల్లె వద్ద చేనేతలు నిర్వహించిన సదస్సు వరకు బైక్‌ర్యాలీ నిర్వహించి లోకేష్ చర్చా వేదికలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర బిసి నాయకులు మోడెం సిద్దప్ప, మాజీ కౌన్సి లర్లు నీలకంఠ, బండినాగరాజ, ఆంజి నేయులు, నాయకులు ప్రభాకర్, భద్రా, రమేష్, శ్రీకాంత్ చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన సుధాకర్‌నాయుడు

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:



మాజీ మంత్రి నారాలోకేష్‌ను యువ గళంలో భాగంగా మదనల్లెకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్‌నాయకుడు కలిశారు. గురువా రం ఉదయం నారాలోకేష్ కాశీరావుపేట బసవద్ద ఆయనను మర్యాద పూర్వ కంగా కలిసి యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని సుధాకర్ నాయుడు ఆశీర్వదించారు. ఇద్దరూ కొంతసేపు మదనపల్లె నియోజకవర్గంలో టిడిపి పటిష్టతపై చర్చించారు.

## రాబోయేది టిడిపినే

నిమ్మనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:



రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం పార్టీయేనని రాజంపేట లోకసభ నియోజక వర్గ దేశం పార్టీ అధికార ప్రతి నిధి లక్ష్మన్న అన్నారు. గురువారం టిడిపి జాతీయ అధికార కార్యదర్శి మదనపల్లెలో పాదయాత్ర సందర్బంగా సిటిఎంలో జరి గిన యువగళంలో లోకేష్‌తో కలిసి సంఘీభావం తెలిపారు. వీరితో పాటు భారీ సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా లక్ష్మన్న మాట్లా డుతూ నేడు మదనపల్లెలోని అన్నమయ్య సర్కిల్‌లో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలన్నారు.

## ఆహ్వానించి అవమానపరచడమెందుకు

### నారాలోకేష్ తీరుపై పాల ఏకరుల ఆగ్రహం

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:

యువగళం పాదయాత్ర సందర్బంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌తో గంటసేపు సమావేశం ఉంటుందని పాల ఏకరుల కులస్థులను ఆహ్వానించి కేవలం అర్జీలు తీసుకొని అవమానపరచడంపై పాల ఏకరి కులస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా సంఘం నాయకులు జన్నే శేషాచలపతి నాయుడు మాట్లాడుతూ నారాలోకేష్ పాదయాత్ర ప్రారంభం సందర్బంగా ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు పాల ఏకరులతో సమా వేశం ఉంటుందని టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తులసీధర్‌నాయుడు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కులస్తుందరు రావాల్సిందిగా పిలుపునిచ్చారు. సమస్య లపై విన్నవించడానికి వెళ్ళినవారిని అక్కడివారు తీవ్రంగా అవమాన పరచడమే కాకుండా కేవలం అర్జీలకు పరిమితం చేసి సెల్ఫీ తీసకొని పంపి వేశారన్నారు. పాల ఏకరి కులాన్ని నిర్లక్ష్యం చేయడంపై నారాలోకేష్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## 108 ఈఎంటి రాజేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

మదనపల్లెక్రైం, మార్చి 9 ప్రభాతవార్త:



మొలకలచెరువు 108 అంబులెన్స్ లో పనిచేస్తే ఈఎంటి ఏ.రాజేష్ గత ఏడాది జనవరిలో యాక్సిడెంట్‌లో మృతి చెందాడు. వీరి కుటుంబానికి ఉమ్మడి చిత్తూరు జిలాల్ల 108 యూనియన్ తరపున రూ.లక్ష ఆర్థికసాయం అంద జేయ డం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివకుమార్, రసూల్, గోపినాథ్, చంద్రబాబునాయుడు, సిబ్బంది, గణేష్, సాంబ, రాజు, చిరంజీవి పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

రామసముద్రం, మార్చి 9 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం పెద్దకురపల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో ప్రజల ఇంటివద్దకే వైద్యసేవలు 104సేవలు అందిస్తున్నారు. జగన్ మోహన్‌రెడ్డి పేదల కోసంవైద్యం ప్రత్యేక దృష్టి పెట్టారని డాక్టర్ శ్వేతారెడ్డి, పద్మజ తెలిపారు. ఉచితంగా రోగులకు మందులు, చికిత్సలు చేయబడునని ఈ అవకాశాన్ని బిపి, షుగర్, గర్బిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్వేతారెడ్డి, పద్మజలతోప ఆటు ఆశా వర్కర్లు భాను, గౌతమి, లక్ష్మిదేవి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## యువగళంకు తరలిన టిడిపి నాయకులు

రామసముద్రం, మార్చి 9 ప్రభాతవార్త



రామసముద్రం మండలం నుంచి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళంకు గురువారం టిడిపి యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు బారీగా తరలి వెళ్ళారు. నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్ర ముందుకు దిగ్విజయంగా ముందుకు సాగాలని ప్రత్యే కంగా పూజలు చేశారు. రాబోయే 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిడిపి నాయకులు పెద్దఎత్తున వాహనాలతో మదనపల్లెలో జరుగుతున్న యువగళం పాదయాత్రకు శ్రీరామనేని జయరామ్‌నాయుడుతో కలసి నారాలోకేష్ పాదయాత్రకు సంఘీ భావం తెలపనున్నారు. పాదయాత్రకు బయలుదేరిన నాయకలు ప్రదీప్‌రెడ్డి, మంజునాథ్, నారాయణప్ప, శ్రీకాంత్, డాక్టర్ శివ, విజయభాస్కర్, హరీష్, నాయకులు పార్టీ కార్యకర్తలు వెళ్ళారు.

## దేవస్థాన భూముల వివరాలు తెలపాలని వినతి

కడప, మార్చి 9, ప్రభాతవార్త:

వి.ఎన్.పల్లె మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన దేవస్థానాల భూములు వివరాలు ప్రొఫార్మా-ఎ ద్వారా గ్రామాల వారీగా మండల తహసీల్దార్లు మరియు భూముల రీసర్వే జరిగే సమయంలో ఫామ్ 10 నోటీసుల ద్వారా తమకు తెలపాలని వి.ఎన్.పల్లె దేవాదాయశాఖ మండల ఇన్‌ఛార్జి, కార్య నిర్వహణాధికారి ఎం.మారుతీ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వి.ఎన్.పల్లె మండల తహసీల్దారును కోరినట్లు సూచించారు.

## ఐదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, మార్చి 9, ప్రభాతవార్త:

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి ఇంటర్మీడియట్‌లో డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ విజయ తెలిపారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 24వ తేదీ లోపు స్థానిక గురుకుల పాఠశాలలో అప్పగించాలన్నారు. 5వ తరగతిలో ఎస్సీ 70, బీసీ 4, ఎస్టీ 15, ఓసీ 1 చొప్పున ఖాళీలు ఉన్నాయని, ఇంటర్‌లో మొదటి సంవత్సరం ఎంపీసీ 40 సీట్లు, బైపీసీలో సీట్లు ఉన్నాయని ఆమె తెలి పారు. 4వ తరగతి పూర్తయిన వారు, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను పాఠశాలలో అప్పగించాలని ఆమె తెలిపారు.

## విద్యార్థులకు క్రీడా పోటీలు

కడప కార్పొరేషన్, మార్చి 9, ప్రభాతవార్త:



విద్యార్థుల జీవితాల్లో క్రీడలు ఒక భాగం కావాలి. శరీర దృఢత్వం ఉంటేనే లక్ష్యాన్ని చేరుకో వచ్చని స్టెప్ సీఈవో సి.సాయిగ్రేస్, నాగార్జున విద్యా సంస్థల ఛైర్మన్ ఎం.శివశంకర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవిలు అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు క్రీడల పట్ల పిల్లలను ప్రోత్స హించాలని కోరారు. గురువారం కడపలోని నాగార్జున మోడల్ స్కూల్‌లో స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఏరోబిక్స్, యోగా, పిరమిడ్స్, ఫింగర్ ఫార్మేషన్స్, రిబ్బన్ ఫార్మేషన్స్, త్రివర్ణ ఫార్మే షన్స్, జుంబా డ్యాన్స్ నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని డైరెక్టర్ శ్రీదేవి, క్రీడా పతాకాన్ని స్టెప్ సీఈవో సాయి గ్రేస్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమన్నారు. అనంతరం శాంతి కపోతాలను ఎగుర వేశారు. విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.శ్రీదేవి, ప్రిన్సిపాళ్లు కుళాయప్ప, వీర శివా రెడ్డి, పీఈటీలు పవన్, సునీల్, గణేష్, టీచింగ్ అండ్ నాన్‌టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళ శక్తిలా ఆదర్శంగా ఎదగాలి

పెద్దతిప్ప సముద్రం మార్చి 9, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పిటిఎం గ్రామంలోని స్థానిక మండల మహిళ సమైక్య ఆధ్వర్యంలో కార్యాలయం నం దు గురువారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ గంగాధర్. ఫీల్డ్ ఆఫీసర్. రవి హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా మహిళలతో మ్యూజికల్ చైర్స్. లెమన్లతో స్పూన్స్ గేమ్స్. ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అంద జేశారు. వెలుగు ఏపీఎం సాంబశివ ఆధ్వర్యంలో మండల సమైక్య సభ్యులకి సీసీలకు సన్మానించారు. అనంతరం ఎంపీడీవో గిరిధర్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ మహిళలు ఈరోజు అన్ని రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం సాంబశివ. మండల సమైక్య ఈసీ సభ్యులు. సంఘమిత్రలు. అకౌంట్ సీసీలు పాల్గొన్నారు.

## 12న బలిజ కులస్తుల వివాహ పరిచయ వేదిక

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 9, ప్రభాతవార్త



పట్టణంలోని కెఎస్సార్ సిఆర్సీ బలిజ కళ్యాణ మండపంలో ఈ నెల 12వ తేదీ ఆదివారం జివిఆర్ ఉచిత బలిజకుల వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నామని నిర్వాహకులు అల్లం చంద్రశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 12న ప్రొద్దుటూరు పట్టణంలో ఏర్పాటు చేసిన జివిఆర్ ఉచిత బలిజ కుల వివాహ పరిచయ వేదికను నియోజకవర్గ బలిజ కులబాంధవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హాజరు కాదల చిన వారు 12వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల లోపు కళ్యాణ మండపంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 12 నుండి 2 గంటల వరకు వధూ వరుల పరిచయ కార్యక్రమం వుంటుందని, మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు భోజన కార్యక్రమం, 3 గంటల నుంచి 4 గంటల వరకు అభ్యర్థుల కౌన్సిలింగ్, అభ్యర్థుల బయోడేటా, పాస్ పోర్ట్ సైజు ఫోటోతో హాజరు కావాలని, ఎటువంటి కమిషన్ లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం వుండదని వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, ఆకుల సుబ్రహ్మ ణ్యం, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, ఢిల్లీ గుర్రప్ప, కిశోర్, సంజీవరాయుడు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలోసుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి రూరల్, మార్చి 9, ప్రభాతవార్త:



కడప పట్టణం దేవుని కడప శివాలయం ఎదురుగా జ్ఞానవి కల్యాణ మండలంలో రాయచోటి నియోజకవర్గ గాలి వీడు పట్టణానికి చెందిన పాకాల మంద రవిచంద్ర సోదరి అలైఖ్య, ప్రశాంత్ వివాహానికి మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయచోటి తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు గురువారం హాజరై వధూవరులను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపారు.

## వసతి గృహంలో న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, మార్చి 9, ప్రభాతవార్త:

కడప నగరం జడ్పీ కాంపౌండ్ దగ్గర ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పా టు చేసి మాట్లాడుతూ అనాథలు, అభాగ్యులు, భిక్షాటన చేసే మహిళల కోసం, పురుషుల కోసం రోడ్డు పక్కన నివసిస్తున్న మహిళలు, పురుషుల కోసం వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రి నిమిత్తం వైద్యం కోసం పట్టణానికి వచ్చే నిరుపేదల కోసం ఒంటరి మహిళల కోసం, ఇంటి వసతి లేక బహిరంగ ప్రదేశాల్లో నివసించే వారు, వివిధ ప్రాంతాల నుంచి పనులు చేసుకోవడానికి వచ్చిన వలస కూలీల కోసం వచ్చిన వారుత రూముల బాడుగు, ఫీజులు చెల్లించలేని విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత నిరాశ్రయుల వసతి గృహాలు ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. సీనియర్ సిటిజన్ టోల్ ఫ్రీ నంబరు 14567పైన అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించాలన్నారు.

## నందివాహనంపై చంద్రశేఖరస్వామి

రామసముద్రం, మార్చి 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని దిగువపేటలో కొలువై ఉన్న ప్రసన్న పార్వతీదేవి సమేత చంద్రశేఖరస్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు నంది వాహనం పై ఊరేగించి భక్తాదులక దర్శనమిచ్చారు. నాలుగు రోజులుగూ స్వామి వారి కళ్యాణోత్సవం, రథోత్సవం వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు మయూరనాథ్ కుటుంబీకులచే నిర్వహించడం ఆనవాయితీ.

## వైభవంగా ముక్కంటేశ్వరుని తిరుణాల

రామసముద్రం, మార్చి 9 ప్రభాతవార్త :



మండలంలోని ఊలపాడు పంచాయితీ నరసాపురం గ్రామంలో ప్రముఖ శ్రీ ముక్కం టేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా తిరుణాల ఘనంగా నిర్వహించారు. ఉత్స వాలు మూడురోజులు పాటు జరగ నున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలోనూ బంధువుల సందడి నెలకొని ఉంటుంది. ఈ ఉత్సవాల ను స్థానిక గ్రామస్థులు స్వామి వారిపూజలను ఘనంగా నిర్వహించారు. తిరునాలకు ఆంధ్రా, కర్నాటక, ఇతర ప్రాంతాలన ఉంచి ప్రనజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మొక్కు లు తీర్చుకొన్నారు. ఈ తిరుణాలకు విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. తిరునాళ్లలో గారడిబొమ్మలు, తొలుబొమ్మలాటలు, చెక్కభజనలు, కోలాటాలు, భాజాభజంత్రీల నడుమ స్వామివారిని పల్లకిలో పుర వీధుల్లో ఊరేగించారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

రామసముద్రం, మార్చి 9 ప్రభాతవార్త :


మణికంఠనాయుడు (ఫైల్)

విద్యుత్‌షాక్‌తో ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన నారేవారిపల్లెలో చోటు చేసుకొంది. మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయితీ నారేవారిపల్లెలో కాపురముండే మణి కంటనాయుడు ఇంటిలో కరెంటు మరమ్మత్తు పనులు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గ్రామంలో విషాద చాయలు అలుముకొన్నాయి.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే దేశాభివృద్ధి

### ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ

కలికిరి, మార్చి 9 ప్రభాతవార్త:



దేశంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించినపుడే దేశాభివృద్ధి సాధ్యమని జేఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి. సత్య నారాయణ అన్నారు. గురువారం జేఎన్‌టియు కళాశాల 10వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆరోగ్యంపై అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధిని చేస్తున్నా రని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. డాక్టర్ గిరిజాకుమారి మహిళల ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ స్త్రీ శక్తిస్వరూపమని సమాజంలో స్త్రీకి ఎప్పుడు గౌరవం తగ్గుతుం దో అప్పుడో సమాజం వినాసనానికి దారితీస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుబాష్, డాక్టరు అపర్ణ, వివిధ విభాగాదిపతులు ప్రొపెసర్లు నాగ ప్రసాద్ నాయుడు, నీరజ, వెంకటేశ్వర్‌రావు, నజీర్, హరిత పాల్గొన్నారు.

## పీలేరులో అన్నదానం

పీలేరు, మార్చి 9 ప్రభాతవార్తః



స్తానిక గురకాయలబండ (రత్నాలకోట) బూరగమంద గ్రామంలో వెలసిన శ్రీగంగా బ్రాహ్మణి విరూపాక్షమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో పీలేరు ఆర్టీసీ ప్రాంగ ణంలో గురువారం ఆలయ ధర్మకర్త గురవయ్య, విజయకుమార్‌స్వామి వారి ఆధ్వర ంలో అన్న దానం చేశారు. కార్యక్రమంలో హరి, సుశీల,హరి, దేవేంద్ర పాల్గొన్నారు.

## మానవ మనుగడకు నీరే జీవనాధారం

గోపవరం, మార్చి 09 ప్రభాతవార్త :

మండలంలోని పి.పి.కుంట ఏకలవ్య నగర్‌లో నేచర్ కన్జర్వేషన్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాచ్ ది రన్ అనే కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో ప్రజలు నీటి వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవడంపై జల సంరక్షణ మన సంరక్షణగా నీటిని వృధా చేయకుండా కుళాయిల ద్వారా వచ్చే నీటిని లీకేజీ కాకుండా వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎన్‌సిఎస్‌ఎస్ అధ్యక్షులు నుసిమి గౌస్ పీర్, వెంకట రమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నీటిని పొదుపు చేసుకుంటే అందరికీ అవసరాలకు సాగు, త్రాగు నీటికి ఉపయోగపడుతుందని వివరించారు.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 9, ప్రభాతవార్త:




పది, ఇంటర్ తరగతుల్లో విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉం టుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ పేర్కొన్నారు. గురువారం మోడల్ స్కూల్లో ఇంటర్ విద్యార్థుల ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పల్ మాట్లాడుతూ 2015 నుంచి ఏపీ మోడల్ కాలేజీలు మంచి ఫలితాలు సాధించి ట్రిపుల్ ఐటీలో ఎంతో మంది విద్యార్థులు ఇంజినీరింగ్ చేస్తున్నారని అంతే కాకుండా అగ్రికల్చర్ ఆర్టికల్చర్ కోర్సుల్లో మంచి ఫలితాలు సాధించి ఉద్యో గాలు సంపాదించారన్నారు. ఈ ఏడాది కూడా 10, ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆమె సూచించారు. అనంతరం ఇంటర్ మొదటి,రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేశారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులు నాటకాలు, నృత్య ప్రదర్శ నలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు శివశంకర్‌రెడ్డి, జమ్రుద్‌బేగం, సుజాతమ్మ,శ్రీకళ, నిత్యపూజయ్య, సుదాకర్, శ్రీని వాసులు, మురళీ నాయక్, ఆసిఫా భాను, సుమియా భారతి, అరుణ్, కుమారి, పీడీ సోమశేఖర్‌నాయక్, ఉమామహేశ్వరి, సుధీర్, రసూల్ పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనబరిచిన డిగ్రీ విద్యార్థులు

కమలాపురం, మార్చి 9, ప్రభాతవార్త:



విశ్వవిద్యాలయ కళాశాల క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన సీఎస్‌ఎస్‌ఆర్ అండ్ ఎస్‌ఆర్‌ఆర్‌ఎం డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టిం గ్ విభాగాల్లో డి.సుధాగౌరి (సెకెండ్ బీకాం), శివప్రత్యూష (థర్డ్ బీకాం), ప్రభుదేవ (సెకెండ్ బీఎస్సీ), రవిశంకర్ వివిధ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. రైఫిల్ షూటింగ్ విభాగంలో ఎం.నాగ రాజు 2వ స్థానంలో నిలిచారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ సీవీ రాజగోపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.పి.కృష్ణ, ఫిజికల్ డైరె క్టర్ బి.నరహరి, జిమ్ మాస్టర్ సుమన్ అభినందనలు తెలుపుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభిలషించారు.

## పెన్షనర్లకు నూతన వేతన సవరణలు చేయాలి

లక్కిరెడ్డిపల్లె, మార్చి 9, ప్రభాతవార్త:



పదవీ విరమణ పొంది ఇంటికాడ ఉంటున్న పెన్షనర్లకు నూతన వేతన సవ రణలు అమలు చేయాలని తాలూకా పెం చిన సంఘం అధ్యక్షుడు వీరవల్లి వెంకట రమణ పేర్కొన్నారు. గురువారం తహసీల్దార్ నరసింహులుకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ పీఆర్సీ అరియర్స్ చెల్లించి పెన్షనర్లకు ఫిక్సేషన్ స్టేట్‌మెంట్ ఇచ్చి తక్షణమే 12వ పీఆర్సీ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. పెన్షనర్లు పెండింగ్ పెన్షన్లు, పెండిం గ్ బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పీఆర్సీ పెన్ష నర్లకు వెంటనే చెల్లించాలన్నారు. ప్రతి నెల 1వ తేదీ పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులు 492 జీవో ప్రకారం మెడికల్ హెల్త్ కార్డులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ట్రెజరరీ రామచంద్రయ్య అధ్యక్షులు విశ్వ నాథ్, సిద్దయ్య, రామకృష్ణ, మల్లికార్జున పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

కడప ఎడ్యుకేషన్, మార్చి 9, ప్రభాతవార్త:

కడప నగరంలోని నబీకోటలో ఉన్న బ్లూ బెల్స్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లూ బెల్స్ పాఠ శాల హెచ్‌ఎం సుజాత మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం పాలక ప్రభు త్వాలు కృషి చేయడంలో విఫలం చెందారని, అందులో భాగంగానే ఎన్నికలలో మహిళలు గెలిస్తే వాళ్ల భర్తలు చలామణి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్లూ బెల్స్ పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి, హెడ్మాస్టర్ అమరావతి, బ్లూ బెల్స్ పాఠశాల ఇన్‌ఛార్జి రాణి, ఉపాధ్యాయురాలు బాలామణి, కృష్ణవేణి, స్వామి, మీనాక్షి, నవల్, సావిత్రి, మహిత, లక్ష్మి, శ్రావణి, ప్రభావతి, షాహి తాజ్, హరిత పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలతో ప్రజల్లో ఆందోళన

ఖాజీపేట మార్చి 9, ప్రభాతవార్త



ఖాజీపేట మండలం సిద్దాం తిపురం గ్రామంలో నివసించే అర్చకుడి ఇంట్లో చోరీ జరి గిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే వరుస దొంగతనాలతో ఖాజీపేట వాసు లు బెంబేలెత్తి పోతున్నారు. వరుస దొంగతనాలు జరుగుతున్న ఇంత వరకు దొంగలను పట్టుకోలేక పోవడంపై సర్వత్రా విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రతి విద్యార్థి బ్లడ్ గ్రూప్ తెలుసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, మార్చి 9, ప్రభాతవార్త:

ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ వారి బ్లడ్ గ్రూప్ తెలుసుకోవాల్సిన అవ సరం ఉందని మున్సిపల్ మెయిన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నాగవేణి తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో గురు వారం విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడ ఏ ప్రమా దం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని మన బ్లడ్ గ్రూప్ తెలుసు కోవడం ద్వారా ఏ ఆపద వచ్చినా వెంటనే సంబంధిత రక్తం ఎక్కించుకొని ప్రాణా పాయం నుంచి బయట పడవచ్చని తెలిపారు. రెడ్ క్రాస్ వారు దాదాపు 450 మందికి పైగా ఉచితంగా బ్లడ్ గ్రూప్ చేయడం గొప్ప విషయమన్నారు. కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రెడ్‌క్రాస్ ల్యాబ్ టెక్నీషియన్లు స్వరూప రాణి, గీతా దరేశ్వర్‌రావు, రాజు పాల్గొన్నారు.

## రైతుల కోసం ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలి

### - బీజేపీ నేత సింగారెడ్డి రామచంద్రారెడ్డి

కడప కార్పొరేషన్, మార్చి 9, ప్రభాతవార్త:



శాసన మండలిని రాజ్యాంగ కర్తలు మేధావుల కోసం ఏర్పాటు చేశారని కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ సింగారెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. కళాకారులకు, ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు ఎమ్మెల్సీలు ఉన్నారు. కానీ రైతులకు సంబం ధించి ఎమ్మెల్సీలు లేరన్నారు. రైతుల కోసం, రైతాంగ సమస్యల కోసం ప్రత్యే కంగా శాసన మండలిలో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయిం చాలని ఎన్నికల కమిషనర్‌కు, కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పాస్ బుక్ కలిగి ఉన్న రైతుల కోసం ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని కోరారు. గురువారం కడప నగరంలో తన కార్యాలయంలో విలేకరులతో సింగారెడ్డి రామ చంద్రారెడ్డి మాట్లాడారు. బీఏ, బీఈడీ చేసిన గవర్నమెంట్ ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు ఎందుకు కల్పించలేదని ఎన్నికల కమిషన్‌ను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విధానం సరి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## పసుపురైతుల బాధలు ప్రభుత్వానికి పట్టలేదు

– అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో మాట తప్పిన సీఎం జగన్

వేంపల్లె, మార్చి 9, ప్రభాతవార్త :



వైకాపా పాలనలో ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యశ్రీ పథకంగా మారిందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పేదలకు కూడా ఉచితంగా, మెరుగైన, కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభిస్తే సీఎం జగన్ పాలనలో ఆ పథకం లక్ష్యం నెరవేరడం లేదన్నారు. 2022 సెప్టెంబరు నుండి నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించలేక రూ.750కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. వెంటనే ఆసుపత్రులకు బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వైకాపా పాలనలో పసుపు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకవైపు పంట చేతికొచ్చింది.. మరోవైపు కొనేవారు లేరన్నారు. కనీస మద్దతు ధర క్వింటాకు రూ.6500 ప్రకటించినా ప్రైవేటు వ్యాపారస్థులు క్వింటా రూ.4500తో చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే మద్దతు ధరతో పసుపు కొనుగోలు చేయాలని ఆయన కోరారు. అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో సీఎం జగన్ మాట తప్పారని తులసిరెడ్డి అన్నారు. రూ.1100కోట్లు కేటాయించి 13లక్షల మంది బాధితుల సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని వైకాపా తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌లో రూ.3039కోట్లు కేటాయించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వెబ్ కాస్టింగ్‌లో ఎలాంటి పొరబాట్లుకు తావివ్వరాదు

–జిల్లా పంచాయతీ అధికారిని ధనలక్ష్మీ

రాయచోటి.మార్చి 09 ప్రభాతవార్త



జిల్లాలో ఈనెల 13వ తేదీన జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిలకు సంబందించి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి గిరీష పిఎస ఆదే శాలమేరకు వెబ్ కాస్టింగ్ పై శిక్షణా కార్యక్రమాలలో భాగంగా ఎలాంటి పొరబాట్లకు తావులేకుండా వెబ్‌కా స్టింగ్ ప్ర క్రియ నిర్వహించేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మీ మరియు నోడల్ అధికారి ఇంజనీరింగ్ విద్యార్థులకు సూచిం చారు. గురువారం మద్యాహ్నం స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో ఆమె మాట్లాడు తూ ఎన్నికలకు సంబందించి చేపట్టాల్సిన వెబ్ కాస్టింగ్ ప్ర క్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకుని పోలింగ్ రోజున ఎలాంటి పొరబాట్లకు తావులేకుండా వెబ్ కాస్టింగ్ ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఈనెల 13వ తేదీన ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవుతుందని పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ప్రక్రియ ద్వారా లైవ్ కాస్టింగ్‌ను ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వహించాలని ఇంజనీరింగ్ విద్యార్తులకు సూచించారు.కార్యక్రమం లో శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.సుధాకర్‌రెడ్డి, డిప్యూటి

## వైఎస్సార్ పార్టీ విద్యార్థి నాలుగు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్‌గా సుంకర చక్రధర్

పీలేరు, మార్చి 9 ప్రభాతవార్తః



దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా పనిచేసినప్పటి నుంచి ఈరోజు వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎంతో చురుకుదనంతో విద్యార్థి సంఘాలను సమన్వయం చేసుకోవడమే కాకుండా మండల స్థాయి నుంచి జిల్లా వరకు జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి మరియు నాలుగు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్‌గా సుంకర చక్రధర్ ను నియమించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులు క్రితం చక్రధర్‌ను అన్నమయ్య, చిత్తూ రు, అనంతపురం, సత్యసాయి నాలుగు జిల్లాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్‌గా నియమించినట్లు అధిష్టానం ఉత్తర్వులు జారీచేసినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి , మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, పదవి కల్పించడంతో వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని పార్టీకోసం అహర్నిశలు కష్టపడతానని కష్టపడటమే కాకుండా పార్టీకి పార్టీ నాయకులకు, విద్యార్థి సంఘాలకు న్యాయం జరిగేటట్లు పోరాడుతానని తెలిపారు.

## డ్రోన్ కెమెరాల ద్వారా రీ సర్వే

ఒబులవారిపల్లె, మార్చి 9, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ రీ సర్వేకి డ్రోన్ల కెమెరాల ద్వారా సర్వే చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికీ భూ రికార్డుల ప్రకారం జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన భూ సర్వేలు చేపడుతున్నట్లు తహసీల్దార్ పీర్‌మున్నీ తెలిపారు. అన్ని విధాలా ఓబులవారిపల్లె మండలంలో దాదాపు 70 శాతం భూ సర్వే పూర్తయినట్లు సమాచారం. రెవెన్యూ అధికారులు సర్వేయర్లు, వీఆర్‌ఓల ద్వారా డ్రోన్ కెమెరాలను ఉపయోగించి భూములు సర్వే చేస్తున్నట్లు వారు తెలిపారు. గత వారం రోజులుగా మండలంలోని ముక్కవారిపల్లె, గాదెల, పెద్దఓరంపాడు, వై.కోట, నూతనపల్లె తదితర పంచాయతీల్లో భూములు రీ సర్వే చేయించడం జరిగిందని రాజంపేట సర్వే విభాగం డీఐ బాలాజీ, మండల సర్వేయర్ భవానీ, పంచాయతీ కార్యాలయాల సర్వేయర్లు గురు, రవితేజ, వీఆర్వోలు వెంకట కృష్ణయ్య, మనోహర్, పెంచలయ్య, హరి ప్రసాద్, నరసింహ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు

–కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.శిల్పకళ

రామాపురం. మార్చి 09 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కడప జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.శిల్పకళా అన్నారు. మండలంలో గురువారం ప్రకృతి వ్యవసాయ యాంకర్ సూరం వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సులు, విజ్ఞాన యాత్రలు, శిక్షణా కార్యక్రమాలు, క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించామని అన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో 8 మంది రైతులకు వేరుశనగలో పశువుల ఎరువు, ఆఖరి దుక్కిలో వేయడానికి ట్రైకోడెర్మా, జీవన ఎరువులు, విత్తన శుద్ధికి రైజోబియ్యం, సుడోమోనాస్, ఎరపంటలు, రక్షక పంటలు, లింగాకర్షక బుట్టలు, జిగురు పల్లాలు, డెల్టా ఎరలు, వేపనూనె, వంటి కీలక ఉపకరణాలను వివిధ యాజమాన్య పద్దతులపై శిక్షణా కార్యక్రమాలను క్షేత్ర సందర్శనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ అవసరం అభివృద్ధికి తోడ్పడుతుందని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని డా.కె.సాయిమహేశ్వరి, తెలియజేశారు. డా.సి.ప్రత్యూష (ఏరువాక కేంద్రం కడప) మాట్లడుతూ ఎరువుల యాజమాన్యంలో పాటించవలసిన మెళకువలు, భూసార పరీక్షలు ఆవశ్యకతను గురించి వివరించారు. వ్యవసాయ అధికారిణి నాగమణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అనుకరించడానికి రైతులు ఉత్సాహం చూపాలని దీర్ఘకాలిక దిగుబడితో లాభాలు పొందవచ్చని తెలియజేశారు. ఇందులో భాగంగా రామాపురం మండలం కొవ్వూరి వాండ్లపల్లి గ్రామ పరిధిలోని రామాంజులు రెడ్డి అనే రైతు పొలంలో ప్రకృతి వ్యవసాయం మీద క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. రైతు 3 సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని, ఈ సాగులో వ్యయం తగ్గి మంచి దిగుబడి పొందడంతో పాటు నేల సారవంతం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, రామిరెడ్డి, ధర్మారెడ్డి, నాగరాజు, శ్రీదేవి, రైతులు పాల్గొన్నారు.

## విద్యకు ఆభరణం క్రమశిక్షణ : ఎంపిడిఓ శేఖర్‌నాయక్

గాలివీడు.మార్చి09 ప్రభాతవార్త



విద్యకు ఆభరణం క్రమశిక్షణ అని ఎంపిడివో శేఖర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గౌతమ్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యనభ్యసించినప్పుడే భావిభారత పౌరులుగా తీర్చిదిద్దపడుతారన్నారు. కష్టపడి చదివతే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్య జీవన గమనాన్ని నిర్దేశిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మాన్యుయేల్, సైజుథామస్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ పరీక్ష ఫలితాలలో శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం

రాయచోటి.మార్చి09 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ మొదటి సెమిస్టర్ విద్యార్థిని విద్యార్థులు, యూనివర్శిటి విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో వై.హర్షిత 86.4 శాతంతో మొదటి ర్యాంక్, జి.హర్షిత 83.2 శాతంతో రెండవ ర్యాంక్, ఏ.వెన్నెల 83.1 శాతంతో మూడవ ర్యాంక్ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి ఎం.పార్వతి ప్రియ 89.66 శాతంతో మొదటి ర్యాంక్, ఎస్.తబుసం 88.44 శాతంతో రెండవ ర్యాంక్, ఎస్.సైదా సుల్తానా 88.22 శాతంతో మూడవ ర్యాంక్ సాధించి యూనివర్శిటి స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను మరియు ఫలితాలు సాధనలో భాగమైన అద్యాపకులను అభినందిస్తూ, ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌళిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకిత భావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డా.బి.బాలాజి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శుభహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డా.ఎ.కార్తికేయన్ మరియు అద్యాపకులు అభినందించారు.

## ఘనంగా మాతమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

గాలివీడు.మార్చి09 ప్రభాతవార్త



అరవీడు పంచాయతీ అలకాన్ చెరువు హరిజనవాడలో ఏర్పాటు చేయనున్న శ్రీమాతమ్మ తల్లివిగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. బుదవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మొదటి భాగమయిన కలస పూజ యాగశాల ప్రవేశం, గణపతి పూజ, అంకురార్పణ, రక్షాబందనం, మహామంగళ హారతి, తీర్దప్రసాదాలు వంటి కార్యక్రమాలను నిర్వహించగా గురువారం అగ్నిహోమం, అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తీర్ధప్రసాదాలను అందజేశారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

–ఈనెల 14న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని

విజయవంతం చేయండి –జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.మార్చి09 ప్రభాతవార్త



చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ద వహించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పై సంబందిత అనుబంద శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలు 382804 మంది ఉన్నారన్నారు. వీరందరికి ఈనెల 14వ తేదీన అల్బెన్డజోల్ 400 మి.గ్రా మాత్రలు తప్పకుండా మింగించాలన్నారు. డ్రాపౌట్స్ మరియు 14వ తేదీన మాత్రలు తీసుకోని వారికి ప్రత్యేకంగా 18వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కొండయ్య, డిసిహెచ్ఎస్. డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ అధికారి డా.శేషగిరి బాబు, ఎన్‌డిడి కార్యక్రమ జిల్లా సమన్వయకర్త ఇంతియాజ్, బిసి వెల్ఫేర్ హాస్టల్ డిప్యూటి డైరెక్టర్, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటి డిడి జాకీర్ హుస్సేన్, జిల్లా జూనియ ర్ కళాశాల ప్రిన్సిపల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, హెల్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

వనిత క్లబ్‌లో సేవలందించిన వారికి ఘన సన్మానం

పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

– ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి

బద్వేలు అర్బన్, మార్చి 09 ప్రభాతవార్త :



సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం అని ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, ఆర్యవైశ్య మహిళా మండలి జిల్లా జనరల్ సెక్రటరి దేవతి లలిత, సెక్రటరి గంగిశెట్టి ధనమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య మహిళా మండలి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గత 7 సంవత్సరాలుగా బద్వేలు పట్టణంలో వనిత క్లబ్‌లో ప్రజలకు సేవలందించిన వనిత క్లబ్ అధ్యక్షురాళ్ల మేడా తులసి హైమావతి, పత్తి రమాదేవి, తులసి వరలక్ష్మీ, తిరువీధి సుజాత, తులసి రాధికతో పాటు ఆవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలు సముద్రాల మాధవీ లత, పంచాయతీ కార్యదర్శి శ్రీరాం నాగలక్ష్మీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కౌన్సిలర్ సొల్లేటి భారతలక్ష్మితో పాటు పలువురు మహిళలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. అనంతరం మహిళా మండలి ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలంటే వంటింటికే పరిమితమయ్యేవారని, నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. మహిళలను గౌరవించడం మన తెలుగు సాంప్రదాయం అన్నారు. బద్వేలు పట్టణంలో గత 7 సంవత్సరాలు పైగా వనిత క్లబ్ ద్వారా పలువురు అధ్యక్షులు పట్టణంలో ఉన్నటు వంటి నిరుపేద ఆర్యవైశ్యులకు ప్రతి నెలా నిత్యావసర సరుకులు, గర్భవతులకు పౌష్టికాహారం లాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన వారి సేవలు మరువలేమన్నారు. మహిళా దినోత్సవం సందర్బంగా జయ శిల్క్ శారీస్ యజమాని దొంతంశెట్టి జయకుమార్, సతీమణి శిరీష కుటుంబ సభ్యులు తమ వంతు సహకరించడం పట్ల వారికి పలువురు మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు తులసి లక్ష్మీదేవి, బచ్చు నాగలక్ష్మీ, కుమారి, బెస్తవేముల నాగశిరీష, వందవాశి ధనమ్మ, కనమర్లపూటి శ్రీదేవి, సముద్రాల సత్యావతి, కొండపల్లి లక్ష్మీకాంతమ్మ, నవ్యశ్రీ, జూటూరు కళ్యాణి, మెంటా లక్ష్మీనారాయణమ్మ, పబ్బతి శ్రీదేవి, ఉరిమి పద్మావతి, గొంట్లా కుమారి, మల్లీశ్వరి, చిప్పగిరి వెంకట సుబ్బమ్మ, చలపాటి కృష్ణ కుమారి, దొంతంశెట్టి శిరీష, జూటూరు పద్మావతి, మేడా లక్ష్మీ, మహిళలు పాల్గొన్నారు.




## రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

–రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి

రాయచోటి టౌన్.మార్చి09 ప్రభాతవార్త



రాయచోటి అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం సిపిఐ బృందం సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి వంగిమల్ల, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు గురువారం వ్యవసాయ శాఖ జిల్లా అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రబీలో పండినటువంటి వేరుశనగ పంట సాగు చేయడానికి దాదాపు 25వేల నుంచి 40వేల రూపాయలు ఖర్చు అవుతున్న దిగుబడి సరిగ్గా రాక పండిన పంటకు గిట్టుబాటు ధర లేక కనీసం 44 కేజీలకు వేరుశనగ 4000 నుంచి 2500కు పంట ధర పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళకు గురవుతున్నారని అన్నారు. అలాగే పొద్దుతిరుగుడు సాగు చేస్తున్న రైతులు దిగుబడి సరిగ్గా రాక గిట్టుబాటు ధరలు లేక కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు ప్రభుత్వం వైపు ఎదురు చూస్తున్నారని తక్షణం ఈ పంటల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ రైతు సంఘం నాయకులు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందపల్లెలో కుక్కల దాడిలో 16 గొర్రెలు మృతి

రాజంపేట అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

మండలంలోని మందపల్లె దళితవాడలో బుధవారం అర్ధరాత్రి గొర్రెల మందపై కుక్కలు దాడిచేయడంతో 16 గొర్రెలు మరణించాయి. గొర్రెలు యజమాని ఇళ్లు ఒకచోట, గొర్రెల పాక మరొకచోట ఉండడంతో ఈ విషయం బయటకు రాలేదు. గురువారం ఉదయం గొర్రెల వద్దకు వెళ్లిన యజమాని చంద్ర చూసి చలించిపోయాడు. మృతిచెందిన గొర్రెలను చూసి లబోదిబోమన్నాడు. కుక్కలదాడిలో గొర్రెలు మరణించిన విషయం తెలుసుకొన్న జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మందపల్లె దళితవాడకు చేరుకొని గొర్రెలను పరిశీలించారు. జడ్‌పి ఛైర్మన్ వెంట పశుసంవర్ధకశాఖ అధికారులు కూడా వెళ్లారు. బాధితునికి ప్రభుత్వం పరిహారం అందేలా చూస్తానని జడ్‌పి ఛైర్మన్ హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి ఆశయ సారథులు మీరే : ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, మార్చి 9 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సారథులు మీరేనని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశచరిత్రలో ముఖ్యమంత్రి ఆశయం గృహసారథులు, వాలంటీర్‌లు అని ఆయన అన్నారు. ఆయన ఆశయాలు వాలంటీర్ల, గృహసారథులపై ఉన్నదని, ఆయన వారిపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని వారికి సూచించారు. ముఖ్యంగా ఆయన చెప్పిన హామీలను 90 శాతం నెరవేర్చారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలకంటే ఎక్కువగా చేశారని అన్నారు. ఇటీవల విశాఖపట్టణంలో జరిగిన గ్లోబాల్ ఎన్విస్టిమెంట్ సమిట్ ద్వారా ఎంతో పారిశ్రామీకరణ ఏర్పడి దేశంలో అగ్ర పారిశ్రామికవేత్తల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు రానున్నాయని, అందుకు నిదర్శనమే మొన్న జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సు అని అన్నారు. వయసులో చిన్నవారైనా ముఖ్యమంత్రి చేపట్టిన పారిశ్రామీకరణలో ప్రపంచదేశాలను ఆకట్టుకొన్నాయని అన్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 9 లక్షల మంది నిరుద్యోగులకు ఎంతో ఉద్యోగ అవకాశాలు వస్తు న్నాయని, పాదయాత్రలో ఆయన నడిచిన సందర్బంలో వచ్చిన ప్రతి సమస్యను సునాయాసంగా పరిశీలించి వాటిని పరిశీలనలో పెట్టి ప్రజా సమస్యలను పరిష్క రిస్తున్నారని అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా మా ఇంటికి ఇన్ని పథకాలు అందాయని స్వాగతంగా తమ గ్రామాల్లో పలుకుతున్నారని అన్నారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తే మరలా ముఖ్యమంత్రిగా జగనే ఉంటారని అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు పులి సునీల్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధిలో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మారుస్తున్నారని అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళ పాదయాత్ర జబర్‌దస్త్‌ను తలపిస్తున్నదని, అతను ఏమి మాట్లాడుతాడో తనకే అర్థం కాదని మహిళలు చిరునవ్వులు చిందిస్తున్నారని పాదయాత్రలో నవ్వుల యాత్రగా తయారైందని సునీల్‌కుమార్ అన్నారు. పంజం సుకుమార్‌రెడ్డి మాట్లా డుతూ ఆశయ రథసారథులు వాలంటీర్లేనని ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగు ణంగా పనిచేయాలని అన్నారు. మరొకమారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని ఆయన అన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాస్తవాలను పక్కనబెట్టి అబ ద్దాలతోనే ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆయనకు పసుపు పూసి గత ఎన్నికల్లో ఇంటికి పంపారని ఇక ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుకు ఆశలు సన్న గిల్లాయని ధ్వజారెడ్డి అనడంతో ఒక్కసారిగా చప్పట్లతో పాల్గొన్నవారు హర్షించా రు. ఈ కార్యక్రమంలో కోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి, గునిశెట్టి రమేష్, సిహెచ్ రమేష్, సుధాకర్‌రాజు, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, గోపి, బుడిగి శివయ్య, దార్ల చంద్రశేఖర్, పెంచలమ్మ, ఆనాల కవిత, ఆనాల చెంగల్‌రెడ్డి, కంచిరాజు రామరాజు, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్‌కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, వైసిపికి చెందిన మల్లు క్రిష్ణారెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దామర్ల సిద్దయ్య,




